సమయపాలన పాటించకపోతే చర్యలు

- కలెక్టర శ్రీహర్ష

మద్దూర్ (కొత్తపల్లి), ఫిబ్రవరి 13 : సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మద్దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖాన పరిధిలోని పని చేస్తున్న ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎంలు సమయపాలన పాటించడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయన్నారు. మళ్లీ జరిగినా, సిబ్బంది పనితీరు మారకపోయినా శాఖ పరమైనా చర్యలు తీసుకోవాలని అక్కడి మెడికల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నెలకు ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని ఆరా తీశారు. మండలంలోని దామ్‌గాన్‌పూర్, రేణివాట్ల గ్రామాలకు చెందిన గర్భిణులకు ప్రైవేట్ డెలివరీలు ఎందుకయ్యాయని ప్రశ్నించారు. ప్రైవేట్ డెలివరీల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. సర్కారు దవాఖానలోనే కాన్పు చేసుకొనేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.

విద్యార్థిని అభినందించిన కలెక్టర్

మహబూబ్‌నగర్/పాలమూరు, ఫిబ్రవరి 13: షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని ప్రభుత్వ బాలికల వసతిగృహం డిగ్రీ విద్యార్థిని సునీత అగ్నివీర్ మహిళా పోలీస్ విభాగానికి ఎంపికైన సందర్భంగా మంగళవారం కలెక్టర్ రవినాయక్ తన కార్యాలయంలో ఆమెను శాలువాతో సన్మానించి, అభినందించారు. అలాగే మహబూబ్‌నగర్ మండల జెడ్పీటీసీ పుల్లూరు రవీందర్‌రెడ్డి దంపతులు మంగళవారం అనాథ పిల్లలకు కలెక్టర్ రవినాయక్, జెడ్పీచైర్మన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా రెడ్‌క్రాస్ సొసైటీ వారికి రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు అనంతరెడ్డి ఉన్నారు.

చిన్నారులకు విటమిన్-ఏ ద్రావణం పంపిణీ

భూత్పూర్ : చిన్నారులకు విటమిన్ చుక్కల మందు వేస్తున్న చైర్మన్

భూత్పూర్, ఫిబ్రవరి 13 : పిల్లలను విటమిన్ లోపం లేకుండా పెంచాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఏ విటమిన్ చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనంలో విటమిన్ లోపం ఏర్పడితే బలహీనంగా మారి, అవిటితనం వచ్చే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. పిల్లలు వయస్సుకు తగ్గట్లుగా బరువు, ఎత్తు పెరిగేలా విటమిన్లను అందించాలని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, అశోక్‌గౌడ్, ఏఎన్ఎం లలితమ్మ, అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, ఫిబ్రవరి 13 : తల్లిదండ్రులు తమ చిన్నారుల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని ఎంపీటీసీ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దజట్రంలో అంగన్‌వాడీ చిన్నారులకు విటమిన్-ఏ ద్రావణం తాగించారు. 9 నెలల నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ అంగన్‌వాడీ సెంటర్లలో పంపిణీ చేశామని ఏఎన్ఎం గోవిందమ్మ తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బన్నమ్మ, చెన్నమ్మ, గంగాభవాని, సత్యమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణలో..

కృష్ణ, ఫిబ్రవరి 13 : రోగ నిరోధక వ్యవస్థ పనితీరుకు, పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు విటమిన్- ఏ అవసరమని ఏఎన్ఎం ఫర్వీన్‌భాను అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని గుడెబల్లూర్, ముడుమాలు, కున్సి, ఆలంపల్లి తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ చిన్నారులకు విటమిన్-ఏ ద్రావణం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు అలివేలు, రామేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఫిబ్రవరి 13 : గ్రామాల్లో అధికారులు, సిబ్బంది పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కౌకుంట్ల తాసీల్దార్ ఎల్లన్న హెచ్చరించారు. మండలంలోని పేరూర్ గ్రామ పంచాయతీకి ప్రత్యేకాధికారిగా నియమితులైన సందర్భంగా మంగళవారం ఆయన గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని అన్ని కాలనీల్లో మురుగు కాలువలను పరిశీలించారు. అలాగే తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి అశోక్‌కుమార్, ఆశలు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడొద్దు

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 13: ఆర్టీసీ డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు సెల్‌ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని నారాయణపేట డీటీవో మేఘాగాంధీ అన్నారు. మంగళవారం పేట ఆర్టీసీ డిపోలో డీఎం లక్ష్మీసుధ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవం నిర్వహించారు. రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. 29 ఏండ్లుగా యాక్సిడెంట్‌లు చేయని సర్వీస్ డ్రైవర్ బాలనాగయ్య డీటీవో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన డైవర్, కండక్టర్లకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు నెంబర్‌కే పరిమితం

- మాజీ మంత్రి డీకే అరుణ

సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 13: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు నెంబర్‌కే పరిమితమవుతాయని బీజేపీ మాజీ మంత్రి డీకే అరుణ విమర్శించారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతురుణమాఫీ, వృద్ధుల పింఛన్, ప్రతి గృహిణికి పింఛన్, తులం బంగారు వంటి పథకాలు ఎప్పుడు అమలుచేస్తారో స్పష్టమైన హామీ ఇవ్వడంలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు బృతి ఇస్తామని ఎన్నికల్లో ప్రియాంకాగాంధీ ప్రకటించారని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎప్పటికి అమలు చేస్తారో చెప్పాలన్నారు. ఈ హామీల అమలుకు రూ.రెండు లక్షల కోట్ల బడ్జెట్ అవసరమని, అసెంబ్లీలో ప్రకటించిన బడ్జెట్‌లో 30శాతం కూడా కేటాయించలేదని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నాగురావు నామాజీ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బస్సులో బయలుదేరిన జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు

మూసాపేట నుంచి నల్లగొండ సభకు తరలివెళ్తున్న నాయకులు

మరికల్ నుంచి నల్లగొండకు బయలుదేరిన నాయకులు

నల్లగొండకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 13: కృష్ణా జలాలు తెలంగాణ హక్కు అని మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున చలో నల్లగొండ కేసీఆర్ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణానది జలాలను కేఆర్ఎంబీకి అప్పగించడంతో మహబూబ్‌నగర్ జిల్లా కరువుకు నిలయంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్రానికి తాకట్టు పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో మహబూబ్‌నగర్ ఎంతో పచ్చబడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి జిల్లాను ఎడారిగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తూ కుట్ర చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ మాజీ అధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, గణేశ్, వెంకన్న, బాలరాజు, ఆంజనేయులు, రవికిషన్‌రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, ఫిబ్రవరి 13: నల్లగొండలో బీఆర్ఎస్ బహిరంగ సభకు మంగళవారం మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, డైరెక్టర్ తిరుపతయ్య, యూత్‌వింగ్ అధ్యక్షుడు వెంకటేశ్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహులు, నాయకులు యాదగిరి, విజయ్‌కుమార్, నజీమ్, శ్రీశైలం, నవీన్, మైపాల్, రాములు వెళ్లారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఫిబ్రవరి 13 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో నల్లగొండలో నిర్వహించే సభను విజయవంతం చేసేందుకు దేవరకద్ర నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి శ్రీకాంత్ యాదవ్, కర్ణం రాజు, కుర్వ రాందాస్, రవీందర్ రెడ్డి, దొబ్బలి ఆంజనేయులు, గోపాల్, మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

మద్దూర్‌లో..

మద్దూర్ (కొత్తపల్లి), ఫిబ్రవరి 13 : బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు నల్లగొండలో నిర్వహించిన చలో నల్లగొండ సభకు మద్దూర్, కొత్తపల్లి మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు.

అడ్డాకుల, మూసాపేట మండలాలో..

మూసాపేట, ఫిబ్రవరి 13 : కృష్ణా జలాలను కాపాడుకోవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అడ్డాకుల మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో నల్లగొండ జిల్లా మర్రిగూడ సమీపంలో నిర్వహించే జల సాధన ఉద్యమ సభకు తరలివెళ్లారు. అలాగే మూసాపేట మండలంలోని ఆయా గ్రామాల నుంచి నాయకులు, రైతులు నల్లగొండకు తెరలివెళ్లారు. కార్యక్రమంలో అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్ పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, ఫిబ్రవరి 13 : ఉమ్మడి మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు నల్లగొండ బహిరంగ సభకు భారీగా తరలివెళ్లారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆదేశానుసారం గండీడ్, మహ్మదాబాద్ మండలాల నుంచి బీఆర్ఎస్ అధ్యక్షుడు పెంట్యానాయక్, బిక్షపతి ఆధ్వర్యంలో బస్సుల్లో, ఇతర వాహనాల్లో వెళ్లారు. జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ జెండా ఊపడంతో వాహనాలు బయలుదేరి వెళ్లాయి. కార్యక్రమంలో పీఏసీసీఎస్ డైరెక్టర్ జంగళ్ల వెంకటయ్య, మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్‌రెడ్డి, ఆయా గ్రామాల సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ అర్బన్ : నల్లగొండకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

మరికల్‌లో..

మరికల్, ఫిబ్రవరి 13 : నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, రైతులు, ప్రజలు నల్లగొండకు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతయ్య, రాజేశ్, రైతులు ఉన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 13 : నవాబ్‌పేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు భారీగా తరలివెళ్లారు. వారిలో ఎంపీపీ అనంతయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, వైస్ ఎంపీపీ సంతోశ్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు తాహెర్, మాజీ ఎంపీపీ శీనయ్య, నాయకులు మధుసూదన్‌రెడ్డి, చెన్నయ్య, అబ్దుల్లా, గోపాల్‌గౌడ్, యాదయ్యయాదవ్, భూపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, శ్రీను, సంజీవరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణగౌడ్, హన్మంతు, రవి పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, ఫిబ్రవరి 13 : మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామల నుంచి బీఆర్ఎస్ నాయకులు బస్సుల్లో మంగళవారం నల్లగొండకు బయలుదేరి వెళ్లారు. నల్లగొండకు వెళ్లిన వారి లో నాయకులు చంద్రశేఖర్, మల్లేశ్‌గౌడ్, బాలరాజు, రవి, బాలప్ప, తిమ్మయ్య, భావని, సచిన్, శ్రీనివాసులు ఉన్నారు.

కృష్ణ నీళ్లల్లో మా వాటను వదలం

భూత్పూర్, ఫిబ్రవరి 13 : కృష్ణానది నీళ్లల్లో మా వాటను వదలమని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లాలో కేసీఆర్ నిర్వహిస్తున్న బహిరంగ సభకు మండలం నుంచి పార్టీ నాయకులు, రైతులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ, గోప్లాపూర్ అశోక్‌గౌడ్, అజీజ్ పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, ఫిబ్రవరి 13 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన నల్లగొండ మహాసభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బిజ్వార్ గ్రామ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్‌గౌడ్, హన్మిరెడ్డి, రామలింగంగౌడ్, సాయిలు, ఆశప్ప, నాయకులు రవీందర్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 13 : నల్లగొండ బహిరంగ సభకు జడ్చర్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. మంగళవారం జడ్చర్ల లోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్లారు. జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి, నాయకులు పాల్గొన్నారు.

కోయిలకొండలో..

కోయిలకొండ, ఫిబ్రవరి 13 : నల్లగొండ బహిరంగ సభకు మండలం నుంచి మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బస్సులు, ఇతర వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు తరలివెళ్లారు.

మక్తల్ నియోజకవర్గం నుంచి..

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 13 : నల్లగొండ సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.

అంకితభావంతో పనిచేయాలి

మక్తల్, ఫిబ్రవరి 13 : నర్వ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ యోగేశ్ గౌతమ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. పోలీసులు అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. చోరీలు, ఫిర్యాదులు, సైబర్ నేరాలు, ఇతర సమస్యలపై 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌పై అవగాహన కల్పించాలన్నారు.

జాతీయస్థాయి టోర్నీకి జిల్లా క్రీడాకారులు

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 13 : పూణెలో ఈనెల 15వ తేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ టోర్నీలో జిల్లా మాస్టర్ అథ్లెట్‌లు చంద్రశేఖర్‌గౌడ్, పరశురాం, దేవదానం, కృష్ణయ్య పాల్గొన్నారు. మంగళవారం జరిగిన పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. జాతీయస్థాయి టోర్నీలో పాల్గొన్న జిల్లా మాస్టర్ అథ్లెట్లను పలు క్రీడాసంఘాల నాయకులు అభినందించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 13 : చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో శ్రీకురుమూర్తి స్వామి ఆలయ హుండీని ఆలయ కార్యనిర్వహణ అధికారి మదనేశ్వర్‌రెడ్డి సమక్షంలో హుండీ డబ్బులు లెక్కించారు. మొత్తం రూ.13,05,790ల ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 13: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మక్తల్ మినీ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. నారాయణపేట జిల్లా అధ్యక్షుడు తాన్సింగ్, ప్రధాన కార్యదర్శి గోపాలం, గురకొండ శ్రీనివాసులు, నిర్వహణ కార్యదర్శులు రమేశ్, అమ్రేశ్, జాంగిర్, సునీత, వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

ఆర్థికంగా అందరూ బలోపేతం కావాలి

- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

సమావేశంలో మాట్లాడుతున్న శివేంద్ర ప్రతాప్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 : చేతివృత్తుల వారితోపాటు సంప్రదాయ, హస్తకళాకారులు అన్ని విధాలా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. మంగళవారం క్రిష్టియన్‌పల్లి సమీపంలోని ఏఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఎంఎస్ఎంఈ(మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్) అభివృద్ధి కార్యాలయం హైదరాబాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి పీఎం విశ్వకర్మ పథకంపై నిర్వహించిన అవగాహన సమవేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. కులవృత్తుల వారికి 18కేటగిరీలలో పనిచేస్తున్న వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి ఐదురోజులు ముందస్తు శిక్షణ ఇవ్వడంతోపాటు రూ.500 చొప్పున స్టైఫండ్ చెల్లిస్తామన్నారు. వృత్తి పరికరాల కొనుగోలుకు రూ.15వేలు ఆర్థికసాయం అందిస్తామన్నారు. వృత్తిదారులు కేవలం 5 శాతం మాత్రమే రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. అర్హులైన అందరూ చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. బాబురావు, ఎంఎస్ఎంఈ అధికారులు శ్రీనివాస్ రావు, శ్రీధర్, డీఆర్‌డీవో యాదయ్య, డీపీవో వెంకటేశ్వర్లు, కార్మిక శాఖాఅధికారి యాదగిరి, లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్, యూబీఐ క్రెడిట్ అధికారి మురళి మోహన్, ఏపీజీవీబీ క్రెడిట్ అధికారిని మెర్సీ, సీఎస్‌సీ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

జడ్చర్ల, ఫిబ్రవరి 13: విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సేవల కోసం మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించవద్దని జడ్చర్ల విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ శ్రీనివాసులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ సేవలు నూతన విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడం, కేటగిరీల మార్పులు, అదనపులోడ్ మంజూరు తదితర సేవలను పొందేందుకు విద్యుత్ సిబ్బందిని గానీ, మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించరాదని సూచించారు. విద్యుత్ సేవలు అవసరమైన వినియోగదారులు నేరుగా జడ్చర్ల పట్టణంలోని విద్యుత్ వినియోగదారుల సేవాకేంద్రంలో, లేదా టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. నూతన ఇంటి మీటర్లు తీసుకునేందుకు కిలోవాట్ లోడ్ కెపాసిటీ గల మీటర్‌కు రూ.1,646, అదేవిధంగా నాన్‌డొమెస్టిక్ మీటర్లకు ఒక కిలోవాట్ లోడ్ కెపాసిటీ మీటరుకు రూ.2,275మాత్రమే చెల్లించాలని ఏడీఈ శ్రీనివాస్ సూచించారు.

సల్లంగచూడు లక్ష్మమ్మ తల్లీ

ఊరేగింపుగా తరలివెళ్తున్న భక్తులు

ఊట్కూర్, ఫిబ్రవరి 13: మండలకేంద్రంలో మంగళవారం గ్రామదేవత ఊర లక్ష్మమ్మ బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతను దర్శించుకునేందుకు ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 5గంటలకు జల్లి బిందె సేవ, 10 గంటలకు బోయిని అమ్మన్న ఇంటి నుంచి పెద్ద బోనం కుండను ఊరేగించారు. భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆచారం మేరకు అర్ధరాత్రి నుంచి ప్రజలు పొలిమేర దాటి వెళ్లొద్దని గ్రామంలో దండోరా వేయించారు. గ్రామ శివారులో ఉన్న బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు సూర్యప్రకాశ్‌రెడ్డి, భాస్కర్, జాత ర కమిటీ సభ్యులు నింగిరెడ్డి, లక్ష్మన్న, ముద్దం రాము పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, ఫిబ్రవరి 13 : మార్చి 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. మంగళవారం పట్టణంలోని కోర్టులో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొనేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ న్యాయమూర్తి ఇచ్చిన లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని 90శాతం వరకు కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో న్యాయమూర్తులు శ్రీనివాస్, మహ్మద్ ఉమర్, సయ్యద్ జాకియా సుల్తానా, న్యాయవాదులు పాల్గొన్నారు.

పశువుల సంత ప్రారంభం

దామరగిద్ద, ఫిబ్రవరి 13: మండల కేంద్రంలో మంగళవారం జరిగే సంతతో పాటు పశువుల సంతను పూజ చేసి మండల యువకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల వారు తమ పశువులైన ఎద్దులు మేకలను అమ్మకానికి తెచ్చారు. ప్రస్తుతం రుసుము లేకుండా అమ్మకాలు నిర్వహిసున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సప్ప, నాయకులు కన్కిరెడ్డి, జోషి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

దేవరకద్ర/భూత్పూర్/మూసాపేట, ఫిబ్రవరి 13 : మండలంలోని డోకూర్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోట్టి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. కలెక్టర్‌గా భువనేశ్వరి, డీఈవోగా మనికంట, ఎంఈవోగా అజయ్, ప్రధానోపాధ్యాయులుగా నందిని, వైస్ ప్రిన్సిపాల్‌గా శంకర్, కరస్పాండెంట్‌గా యశ్వంత్‌తోపాటు 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. భూత్పూర్ మండలంలోని కప్పెట యూపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. డీఈవోగా పూజ, ఎంఈవో